సంపుటము 11 సంచిక 125

Regd. 1975. Reg. No. 45.

గోలకొండపత్రిక

హైదరాబాద్ శుక్రవారము 10-5-57 13-5-57

సంపాదకుడు: వి.న. నరోత్తమరెడ్డి బి. ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

విల్లివ్వడు
అన్సర్ అలీ మహ్మద్ అలీ
పెర్ఫ్యూమర్స్, లక్నో వారి
వివిధ రకముల అత్తర్లు, జర్దా, తులసీనా, పన్నీరు వాడండి.
త్రాంచి మేనేజరు:
అన్సర్ అలీ మహ్మద్ అలీ పెర్ఫ్యూమర్స్
గుల్జార్ హౌస్, హైదరాబాద్

ఇండియాలో మిరపపంట చరిత్ర

న్యూఢిల్లీ, మే 12: 17 వ శతాబ్ది మధ్యభాగంలో మిరప కాయల వాడకం తర్వాతి రోజుల్లో ఇండోనేషియా నుండి భారతదేశానికి వ్యాపించింది. ఇప్పుడు భారతదేశంలో 12 లక్షల ఎకరాలలో 11 మిలియన్ల టన్నుల ఎండు మిరప 8 మిలియన్ టన్నుల పచ్చి మిరపపంటకు తగిన వాడకం ఉంది!

మిరపపంటను మేరకంటి తుపానే కాపాడేందుకు సహకార సంఘాలు ఏర్పడాలనీ ఎగుమతి సౌకర్యం ప్రయోజనాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వాలు కానున్న పర్యాలు తీసుకోవాలనీ కేంద్రప్రభుత్వ మార్కెటింగ్ డైరెక్టరేట్ నివేదికలో పేర్కొనబడింది.

జడ్చర్ల రైలుప్రమాదంలో రైల్వేవారి దోషంలేదని ప్రభుత్వతీర్మానం

తప్పు ఇంజనీర్లదని విచారణ సంఘం నిర్ణయించినప్పటికీ అనేకస్థలాలలో అభిప్రాయ భేదాలు

సెక్యులర్ రాజ్యంలో మతసంస్థలకృషిపరిమితి

విద్యా సాంఘిక రంగాల వరకేనని స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు సూచన

హైదరాబాద్, మే 12

భారతదేశంవంటి సెక్యులర్ రాజ్యంలో మతసంస్థలన్నీ తమతమ వారి విద్యా, సాంఘికాభివృద్ధుల నిమిత్తం తమ కృషిని పరిమితం చేసుకోవాలని రాష్ట్ర శాసన సభాపతి శ్రీ కాళేశ్వరరావు పేర్కొన్నారు. ఆంధ్రప్రాంతానికి సంబంధించి సంకలపడ్డ అయా కులాలలోని వర్గ భేదాలు అంతగా పట్టింపులో లేవనీ, అందరూ కలిసి వ్యవహరిస్తున్నారనీ ఆయన పేర్కొన్నారు. మత విషయాలమీద కొట్లాడుకోకుండా రాష్ట్రాన్ని పరిపాలించాలని శ్రీ కాళేశ్వరరావు విజ్ఞప్తి చేస్తూ అన్ని మతస్థులూ రాష్ట్రాభివృద్ధి లక్ష్యంతో [illegible] యీనాటి కార్యక్రమాలు [illegible] అన్నారు.

[illegible], పెద్దపల్లి తాలూకా యీనాటి సభలు [illegible] లేవు అని శ్రీ కాళేశ్వరరావు [illegible]

లింగంపల్లిలోని పేరొక్కన విద్యార్థుల హాస్టలులో మూడు రోజులు సాగే యీ మహోత్సవము నేడు జగద్గురు శ్రీ జానకీ పండితారాధ్య శివాచార్యులు అధ్యక్షత వహించారు. విద్యారంగంలో పేరొక్కన్నంతో కృషి చేసినవారనీ, యీ వారు రాజకీయ రంగంలోకూడా ప్రవేశించాలనీ ఆయన తమ అధ్యక్షోపన్యాసములో అన్నారు.

[illegible]30 మంది ప్రతినిధులు పక్షాలకు హాజరవుతున్నారు. [illegible] సమితి అధ్యక్షుడు శ్రీ ఎం [illegible] రావు స్వాగతోపన్యాసము-

స్పీకర్ కాళేశ్వరరావు పేరొక్కన మత ప్రాశస్త్యాన్ని ప్రస్తావిస్తూ శివుడు త్యాగమూర్తిగాను, పార్వతి ఆదర్శప్రాయమైన దేవతగాను హిందూమతంలో నిలిచారని పేర్కొన్నారు.

టీ, కాఫీ అలవాటు

ఆంధ్రలోని కొన్నిపట్టణాల సర్వే

హైదరాబాద్, మే 12

కాకినాడ, మచిలీపట్టణం, భీమవరం పట్టణాలలో టీ, కాఫీ అలవాటులేనివారలు ఎంతకలంకన్నదీ ఇటీవల భారత ప్రభుత్వ టీబోర్డు స్టాటిస్టికల్ బ్రాంచిక సర్వేచేయబడినది.

అందువల్ల కాకినాడలో విచారించబడిన 605 కుటుంబాలలో 417 అనగా 51.8 శాతము టీ త్రాగేవారు కాఫీ త్రాగేవారు 43.1 శాతము ఉన్నారని తేలినది.

మచిలీపట్టణంలో విచారించబడిన 578 కుటుంబాలలో టీ త్రాగేవారు 23.3 శాతము కాఫీ త్రాగేవారు 41.7 శాతము ఉన్నారు. భీమవరంలో 416 కుటుంబాలు విచారించబడగా అందు 48.7 శాతము టీ త్రాగేవారు, 40.6 శాతము కాఫీ త్రాగేవారు ఉన్నారని తేలినది.

ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్

21 సభలకు శ్రీనెహ్రూ సందేశం

న్యూఢిల్లీ, మే 12

మీరట్‌లో సమావేశమవుతున్న ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ 21 సమావేశాలకు ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఒక సందేశాన్ని పంపిస్తూ ఇలా తెలిపారు:

ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ మీరట్‌లో జరుగుతున్నందుకు నా శుభాకాంక్షలు. దేశపు ఇతర భాగాలకంటే గ్రామప్రాంతాలలో రహదారుల అభివృద్ధి అవసరం ముఖ్యమైనదిగా ఉన్నది- ఈ విషయమై రోడ్స్ కాంగ్రెస్ తన దృష్టిని కేంద్రీకరించగలదని నేను నమ్ముతున్నాను.

వాణిజ్య విషయాల బోధన

అధ్యాపకులకు లండన్‌లో శిక్షణ

న్యూఢిల్లీ, మే 12

వాణిజ్య విషయాలను బోధించే అధ్యాపకులకు లండన్‌లో సర్ ఇసాక్ పిట్‌మన్ అండ్ సన్స్ లిమిటెడ్ వారు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులలో ఎనిమిదుగురు భారతీయులు పాల్గొనడానికి 1957 సెప్టెంబరులో యీ తరగతులు ప్రారంభమవుతాయి. ఉచితంగా శిక్షణ గరపడమే గాక, వారు పున్నకాలనూ, కాగితాలనూకూడా ఉచితంగానే సరఫరా చేస్తారు. అయితే, మిగిలినఖర్చులన్నీ అభ్యర్థులుగానీ లేదా వారు పనిచేస్తున్న సంస్థలు యజమానులుగానీ భరించవలసి ఉంటుంది.

అభ్యర్థులు బి-కాం పరీక్షలో కనీసం ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉండాలి. ఒక గుర్తింపబడిన విద్యాసంస్థలో కొండేళ్ళ బోధనానుభవం ఉండాలి. పాల్గొనేందు పైచదువైనందున ఎక్కువ వెన్నెలలో పాఠ్య మీ క్రమాన్ని ఉండాలి. వయస్సు 35 ఏళ్ళకు మించరాదు.

ఇందుకు సంబంధించిన దరఖాస్తు ఫారాలనూ, ఇతర వివరాలనూ కేంద్ర విద్యామంత్రిత్వశాఖ స్కాలర్ షిప్పుల విభాగం (ఎస్ 9), భారత ప్రభుత్వం న్యూఢిల్లీ అనే చిరునామాకు వ్రాసి పొందవచ్చును. పైచిరునామాకే 1957 జూన్ 15వ తేదీలోగా అభ్యర్థులు తమ దరఖాస్తులు పంపుకోవాలి.

డా॥ జె. ఆర్. మెక్‌గిబన్

హైదరాబాదు 14 వ తేదీన వచ్చి 16 వరకు ఉండగలరు.

ఆంధ్ర సారస్వత పరిషత్తు

ప్రాథమిక, మాధ్యమిక, ప్రవేశ విశారద పరీక్షలు జూలై 6,7,8,9 తేదీలలో జరుగనున్నవి.

వ॥ పాకిస్థాన్ శరణార్థులకై 53.72 కోట్ల నష్టపరిహారం

1957 మార్చి నెలాఖరువరకు పరిష్కారమైన 1.90 లక్షల క్లెయిముల వివరాలు

న్యూఢిల్లీ, మే 12

పశ్చిమ పాకిస్థాన్‌నుండి వలస వచ్చిన శరణార్థుల క్లెయిములను పరిశీలించి భారత ప్రభుత్వం 1957 మార్చి ఆఖరువరకు వారికి అందచేసిన నష్టపరిహారం మొత్తం 53.72 కోట్లదైనా ఉంది.

ఈ మొత్తంలో 33.76 కోట్లు నగదుగాను, 11.65 కోట్లు అస్తుల బదిలీ రూపంలోను, 8.31 కోట్లు పబ్లిక్ బకాయిలను పద్దు కాటువేయు రూపంలోను చెల్లింపబడినవి.

ఇక్కడుదాచిన నెలలోపల 3.20 కోట్లు నష్టపరిహారంగా యివ్వబడినట్లు తెలుస్తున్నది.

కేంద్ర పునరావాసశాఖవారు మార్చి ఆఖరువరకు 1.90 లక్షల మంది శరణార్థుల క్లెయిములను పరిష్కరించారు. మొత్తం క్లెయిములు లక్షలు దాటాలు చేసిన వారి సంఖ్య 4.63 లక్షలు.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

తెలుగులో వ్యవహారాలకై తీర్మానం

హైదరాబాదు, మే 12

హైదరాబాదు నగరమునిసిపాలిటీ పరిపాలన కార్యక్రమాలను ఉర్దూతో పాటు తెలుగులోనూ అమలుపరిచేందుకు మున్సిపల్ కౌన్సిలర్ రషీద్ ప్రతిపాదించిన తీర్మానం మే 20వ తేదీన జరిగే హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ సమావేశంలో చర్చకు రాగలదు.

కొన్నాళ్ళక్రితం ఇట్టి తీర్మానం ప్రతిపాదించబడగా త్రోసివేయబడి ఉండెను.

బ్రిటిష్ విడచిన బూటులోకి అమెరికా

పాకిస్థాన్‌లోని నేటి పరిస్థితులకు 1757 పరిస్థితులకుసాపత్యమున్నదని ఇఫ్తికార్ అహ్మద్

కొత్తఢిల్లీ, మే 12

పాకిస్థాన్‌లోని ప్రస్తుత పరిస్థితులు 1757లోని భారత పరిస్థితులతో పోలి వ్యవహరిస్తున్నాయని విదేశీ ఇఫ్తికార్ అహ్మద్ శనివారం పార్టీ కార్యాలయ విశ్రాంతి సేవిత బహిరంగసభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు. ఇక భారత స్వాతంత్ర్య శతాబ్ది సందర్భంలో విశ్రాంతిచేయబడినది.

మియ్యా ఇఫ్తికార్ అహ్మద్ ఇట్లా తెలిపారు: "అక్కడ బ్రిటిష్ వారు వ్యాపారస్తులుగా నటించి తరువాత పలువురు దారులుగాను దేశరక్షకులుగాను అయినారు. నేడు అమెరికన్లు పాకిస్థాన్ స్వాతంత్ర్యాన్ని కాపాడడంలో అప్పటి బ్రిటిషర్ల పాత్రను వహిస్తున్నారు. అప్పటి భారతీయ పరిపాలకులవలె ఇప్పటి పాకిస్థానీ పాలకులు వ్యవహరిస్తున్నారు. నేను మనం 1857 భారత స్వాతంత్ర్య పరుపు శతాబ్ది నిజపరుపుకొనే బదులు 1757 శతాబ్దిని జరుపుకొనడం తగునని అన్నారు.

ఆ వంతెనకు ప్రత్యేక పరిశీలకుని ఉంచక పోవడం స్థానికాధికారుల పొరపాటు

కావచ్చునని కేంద్రం ఉద్దేశం

న్యూఢిల్లీ, మే 12

జడ్చర్లవద్ద 1956 సెప్టెంబరు 8 వ తేదీరాత్రి జరిగిన రైలు ప్రమాదానికి బాధ్యత వహించవలసినది రైల్వేశాఖయేననీ, దోషం రైల్వే సీనియర్ ఇంజనీరింగ్ అధికారులదేననీ బొంబాయిహైకోర్టు న్యాయమూర్తి శ్రీ సుందర్‌లాల్ త్రికంలాల్ దేశాయి అధ్యక్షతన భారతప్రభుత్వం ఏర్పాటుచేసిన విచారణసంఘం నిర్ధారించింది.

ఈ విచారణసంఘం రైల్వే ప్రమాదంమీద రైల్వేల ఇన్స్‌పెక్టర్ విచారణజరిపి అందచేసిన నివేదిక పరిశీలించినతరువాత యీ నిర్ధారణ కావించింది- రైల్వేల ఇన్స్‌పెక్టర్ మాత్రం తన నివేదికలో దోషం ఫలానావారిదని నిర్ధారించేందుకు అవకాశం లేదన్నారు.

కేంద్రప్రభుత్వం విస్తరించిన విచారణసంఘంలోని ఇరువురు అధికారులు విభిన్నాభిప్రాయాలు వెల్లడించారు-

ఈ విచారణసంఘం నివేదికమీద కేంద్రప్రభుత్వం ఒక తీర్మానం కావిస్తూ ముఖ్యంగా సాంకేతిక విషయాలలో కూడినంతవరకు సాధారణ సంఘం సభ్యులు భిన్నాభిప్రాయాలు వెల్లడించి ఉన్నందున ప్రభుత్వం తిరిగి యీ కేసువిషయాన్ని సమంజసం చేయవలసిన అవసరంఏర్పడుతున్నదని పేర్కొన్నది.

విచారణసంఘం నివేదిక, ఇద్దరు అసెసర్ల విడి అభిప్రాయాలు, రైల్వేల ఇన్స్‌పెక్టరు నివేదిక, వీటన్నింటిపై ప్రభుత్వతీర్మానము నేడిక్కడ ప్రకటింపబడ్డాయి-

ప్రభుత్వ తీర్మానాంశాలు

సెంట్రల్ రైల్వే అధీనములో మొత్తం 15 చోట్ల వంతెనలున్నాయి.

జడ్చర్లవద్దవంతెన డిజైన్ ఫౌండ్రీలా ప్రకారం పర్యాధారపు నీటి వారు వలన అవసరమైన కూలుల వెడల్పు కలిగి ఉండదని, 30 సంవత్సరాల అనుభవం కలిగిఉన్న చీఫ్ ఇంజనీర్ శ్రీ తిరుమల అయ్యంగార్ విచారణ సంఘం ప్రశ్నకు జవాబిస్తూ అభిప్రాయం వెల్లడించినప్పటికీ సంఘసభ్యులైన కొందరు యీ అభిప్రాయం అంతిమమన్న కారణంతో దాన్ని విచారణా సంఘం దురదృష్టకరమైనదని ప్రభుత్వము తన తీర్మానంలో పేర్కొన్నది.

ఇక అనగాం వంతెన ప్రమాదం తర్వాత సెంట్రల్ రైల్వేలోకూలు వెడల్పు అధికం చెయ్యాల్సిన అవసరత నిర్ణయిస్తూ విచారణ చర్యలు తీసుకోబడ్డాయి అన్న విషయం ప్రభుత్వం ప్రస్తావించి ఆ విధంగా 12 వంతెనలు తిరిగి కట్టబడ్డాయనీ, సం 229 (జడ్చర్ల ప్రమాదంవంతెన) వంతెనకు పూర్వపరిస్థితి విధించేటు గమనిక ప్రమాదాన్ని అనుసరించి విధివిధానాన్ని తీసుకోబడలేదని ప్రభుత్వ తీర్మానం సూచిస్తున్నది. 1916 లో వంతెన నిర్మించబడినప్పటి నుండి లోపం లేదు కాబట్టి యీ ప్రమాదానికి రైల్వే అధికారులగాని, సీనియర్ ఇంజనీరింగ్ ఉద్యోగులగాని బాధ్యులకారని ప్రభుత్వం తీర్మానంలో ఉద్ధేశాన్ని వెల్లడించింది.

ఇకపోతే పై ఉద్యోగులజాగ్రత్త విషయం, మహబూబ్‌నగరం-జడ్చర్ల మధ్యగల 11 మైళ్ల దూరములోను 9 మంది పెట్రోల్‌మెన్‌లు ఒక బాచ్‌మన్ డ్యూటీలోఉన్నారని అందువల్ల ప్రమాదాన్ని నివారించే సౌకర్యం కల్పించాలని కాబట్టి తక్షణ రైల్వే శాఖవారిని సీనియర్ ఇంజనీరింగ్ ఉద్యోగులనియామించాలని ఇక అగస్టు 1(1956)నాడు మరమ్మత్తైయిన ఆ వంతెనకోసం ప్రత్యేకం వాచ్‌మన్‌ను నియామకం చేయకపోవడం స్థానిక పరిపాలనాధికారుల పొరపాటు మాత్రమేనని ప్రభుత్వము భావించింది.

ఆర్.టి.డి. స్టోర్స్ సర్వీసు విభాగం

25 వ తేదీన సమ్మెకు కార్మికుల నోటీసు

హైదరాబాద్, మే 12

[illegible] పెండ్లుకల నిర్వహిస్తున్న భారీ పెద్ద ఛార్జీలకు స్టోర్స్ అధికారిగా పనిచేసినందుకు సరళ సూచకంగా ఈ నెల 25 నుండి ఆర్-టి-డి. స్టోర్స్ పరియు కొనుగోలు సెక్షన్ పని వారలు సమ్మెచేయగలరని అధికారులకు హైదరాబాదు స్టేట్ ట్రాన్స్‌పోర్టు ఉద్యోగుల యూనియన్ నోటీసు అందచేసినది.

అధికారులు ఇట్టి విధానాన్ని అవలంబించుటవల్ల స్టాఫ్‌లో అసంతృప్తి అధికమయినదని ఈ సందర్భములో ఆయా అధికారులకు ఒక తీర్మానము తెలుపుకున్నది.

సేనా వాహినిని ఇబ్బడి చేయాలి

ఊరక కళలను పెంపొందిస్తే చాలదు

వీరసావర్కార్ హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 12

కష్టపడి ఆర్జించుకొన్న స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోవాలంటే దేశమంతటా క్షత్రియమే సైనిక శిక్షణ అమలుపరచడం అవసరమని ప్రముఖ హిందూమహాసభానాయకుడు శ్రీ వీరసావర్కార్ యీనాడిక్కడ 1857 తిరుగుబాటుదినోత్సవ సభలో ఉపన్యసిస్తూ హెచ్చరించారు.

ప్రభుత్వం కనీసం సైన్యాన్ని రెట్టింపుచేసి సైనికశక్తిని ప్రజలలో సైనికత్వం ఉద్భవించేందుకు మార్గదర్శకత్వం చేయవలసిన బాధ్యతను ప్రభుత్వం స్వీకరించాలని వీరసావర్కార్ సూచించారు- సంగీతం, కళలు, నాట్యాలను పోషిస్తూనూర్చుంటే లాభంలేదు. సైనికశక్తిని మరింత పెంచి బలహీనులను ఇస్తుండడం అవసరమని ఆయన అన్నారు.

యుద్ధభద్రాన్ని గౌరవించాలి- భద్రమే మనస్వాతంత్ర్యాన్ని రక్షించేది- తర్వాతనే కలం- అ స్వాతంత్ర్యంఉంటేనే గీతాలు పాడుకోడం సంభవిస్తుందని ఆయన హెచ్చరించారు.

డా॥ ఇ. మోసే హైదరాబాదుకు, త్రివేణీసంగమం నుండి 27 వ తేదీ వస్తున్నారు.

పేదహరిజనుల పాక

ర్యార్థం మరో కాలనీ

అమ్ముగూడావద్ద 'కమలానెహ్రూనగర్'కు మంత్రి శ్రీ సంజీవయ్య శంకుస్థాపన

సికింద్రాబాద్, మే 12

అమ్ముగూడా వద్ద యీ నెల 15 వ తేదీన కమలానెహ్రూనగర్ కాలనీ రాష్ట్ర సాంఘిక సంక్షేమ కార్మిక శాఖల మంత్రి శ్రీ డి. సంజీవయ్య శంకుస్థాపనోత్సవం జరిపారు. కాగా సభ్యులు డా॥ ఎం- ఎస్- అప్పిరెడ్డి సమక్షం యీ ఉత్సవ సభకు అధ్యక్షత వహించారు.

ఈ కమలా నెహ్రూనగర్‌లో రెండువందల ఇండ్లు నిర్మించబడుతాయి- గృహనిర్మాణ శాఖవారు యీ ఇండ్లు నిర్మించుటకు పూనుకొన్నారు. ఈ కాలనీ నిర్మాణములో శ్రీ బి- హెచ్- కృష్ణమూర్తి సహకార కమిటీ సభ్యులు చూపుతున్న శ్రద్ధాసక్తులను మంత్రి శ్రీ సంజీవయ్య అభినందించారు.

శ్రీ సంజీవయ్య తన ఉపన్యాసములో హరిజనులు తమంత తాము మారడం జేసి, కార్యక్రమాలు చేపట్టి, ఇతర ప్రజానీకంలో సమాన స్థాయికి రావడానికి కృషి జరుపుతున్నారని ఉద్యోగించారు- ఇదివరలో మిలిటరీ అధికారుల పద్ధ శిక్షణలు పొందిన పాలకుల పాత్ర కార్యార్థం నిర్మించబడుతున్న కమలా నెహ్రూనగర్ విషయంలో ప్రభుత్వము అన్నివిధాలా చేయవలసి యివ్వగలదని శ్రీ సంజీవయ్య అన్నారు.

కాలనీ కమిటీ కార్యక్రమాలను శ్రీ కృష్ణమూర్తి సమీక్షించారు- 15 సంవత్సరాలలో కాలనీకి భూమి సంపాదించడానికి ప్రయత్నిస్తుంటే, యీనాటి కలిగిఉన్నామైందని, మున్ముందు అక్కడ నివసించబోయే పౌరులందరే స్వయంగా కాయకష్టము చేసి, పరిశ్రమలు చెమ్చుకొని ఇండ్లు నిర్మించుకుంటారనీ, ఇండ్ల నిర్మాణములో అవసరమయ్యే కలపను పట్టణం చేస్తూ పరిశ్రమలను నిర్మాణ స్థలానికి చేర్చే బాధ్యతను ప్రభుత్వము స్వీకరించిందని వెల్లడించారు-

కమలానెహ్రూనగర్‌లో కట్టబడే ఇండ్లకు రెండు గదులు, వరండా ఉంటాయి-

శ్రీమతి కుమారి కాదేవి (ఎం-ఎల్-సి) కూడ ప్రసంగించారు-

(ఎ ఎస్. ఎస్)

ప్రమశిక్షణ, కలుపుగోలు ప్రవర్తనల ఆవశ్యకత

కొంపల్లి శిక్షణ శిబిర దినోత్సవంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అభిభాషణ

కొంపల్లి, మే 12

"శిబిరజీవితాన్ని అనుభవించడం వల్ల క్రమశిక్షణ, కలుపుగోలు ప్రవర్తన అందుకోగలుగుతారు- తమగుణాలు మారవలసినవి" అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి యీ సాయంత్రం కొంపల్లిలో స్వహస్తంతో ఎన్-సి-సి, సాంఘిక సేవాశిబిరపు అటలపోటీలలో గెలిచినవారికి బహుమతులందజేస్తూ అన్నారు.

నేడు శిబిరపోత్సవాల సందర్భంగా జరిగిన అటలపోటీలను తిలకించడానికి స్థానిక సంస్థలమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి, కాకతీయ వైస్‌ఛాన్సలర్ శ్రీ దోరైస్వామి, విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ కాంజీలాల్ మున్నగువారు విచ్చేసారు.

ముఖ్యమంత్రి శిబిరమందుంచబడ్డ టెంటులలో ఎన్- ఎస్- చౌదరి స్వాగతమిచ్చారు- తర్వాత ముఖ్యమంత్రి గౌరవవందనం స్వీకరించారు-

శ్రీ చౌదరి మాట్లాడుతూ 1953 లో ఏర్పాటైన ఎన్-సి-సి- యూనిట్‌లు యీనాటికి ఆంధ్రప్రదేశ్ అంతటా విస్తరిల్లాయనీ, సాంఘికసేవకోసం శిక్షణనందరినీ ఒకచోటికి చేర్చేనిమిత్తం బాల్కశిక్షణ శిబిరం నిర్వహించబడుతుందనీ కొంపల్లిశిబిరంలో 2 వేలమంది శిక్షణ పొందుతున్నారనీ తెలిపారు-

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ మూలభాగాలనుండి యీ శిబిరంలో పాల్గొనడానికి వచ్చిన బాలురలు, యువజనుల ఉత్సాహ శక్తులను అభినందించారు- శిబిర జీవితంవల్ల శిక్షణ పొందుతున్న అనుభవం మున్ముందు జీవితంలో వారికి సక్రమపౌరత్వపు లక్షణాలనుసంపాదించి పెట్టగలదని ముఖ్యమంత్రి అన్నారు- సామూహికజీవితాన్ని గడపడంలోనే సామూహికంగా కృషి సాగడంలోనే శిక్షణ అనుభవం పొందాలంటూ ఆయన వారి కృషి ఇహలోక ప్రయోజనకారి కాగలదని అన్నారు.

జాతీయ గీతాలాపనతో సమావేశం ముగిసింది.

(ఎ-ఎస్-ఎస్)

హిమాచల్ ప్రదేశ్ ప్రాంతీయ మండలి

ప్రచారానికి వచ్చే పక్షంలో కాంగ్రెస్ నాయకుల ప్రయాణం

సిమ్లా, మే 12

వచ్చే పక్షంలో కాంగ్రెస్ అధ్యక్షులు ఢేబర్, ఎ- ఐ- సి- సి- ప్రధాన కార్యదర్శి శ్రీనన్నాచారియ అనన్వాల్, కేంద్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి, శ్రీమతి ఇందిరాగాంధి హిమాచల్ ప్రదేశ్‌కు వస్తున్నారు.

హెచ్ సి- సి- సి- శ్రీ ధాన కార్యదర్శి శివానందరావులు ఒక కమిటీ రోజులు సూర్యమే హిమాచల్ ప్రదేశ్ ప్రాంతీయ మండలి 41 స్థానాలకు, లోకసభ 4 స్థానాలకు పోలింగ్ జరుగుటకు మిగిలిఉన్నాయని, ప్రదేశ్ కాంగ్రెస్ కాగానే ప్రచారం చేస్తున్నదని తెలిపారు.

రాజధాని నగరాని ఉజ్జ్వల భవిష్యత్తు

గ్రేయిన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ విందులో స్పీకర్ ఆశాభావం

హైదరాబాద్, మే 12

ఉభయ నగరాలనుండి పార్లమెంటుకు, శాసనసభకు ఎన్నికైన వారి గౌరవార్థం యీ సాయంత్రం ఉస్మాన్‌గంజ్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రేయిన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ విందు సమావేశము ఏర్పాటు చేసింది.

దీనికి స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు అధ్యక్షత వహించారు-

విందు అనంతరం స్పీకర్ తన ప్రసంగములో ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరానికి ఉజ్జ్వల భవిష్యత్తు కలదని ఆశించారు-

హోంమంత్రి శ్రీ వి- రంగారెడ్డి, విద్యుచ్ఛక్తిశాఖామంత్రి శ్రీ కె- బి- నరసింగరావు, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ జానకీదేవాయన్, శ్రీ కొత్తూరి నీతయ్యగుప్త తదితరులు పాల్గొనగలరు.

పశ్చిమ బెంగాల్ ఆహార పరిస్థితి

కేంద్ర మంత్రికి సహాయానికై అభ్యర్థన

న్యూఢిల్లీ, మే 12

పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు రేణు కారీ, జనరల్ కాశీభట్టాచార్యజీ కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిగారు తమ నియోజకవర్గాలలో ఆహార పరిస్థితిని పట్ల గాలాన్నదర్శించారు.

పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని జిల్లాలలో పంటలు దెబ్బతినడం మూలాన ఆహార పరిస్థితి క్లిష్టమవుతూ వచ్చినది. గత సంవత్సరంకూడా వరదలవల్ల ఈ ప్రాంతములందు పంటలు దెబ్బతిని ఉండెను.

శ్రీ కైన కేంద్ర ప్రభుత్వము సంపూర్ణంగా ఆహార క్లిష్టతను ఎదుర్కొనడానికి సహాయపడగలదని, పశ్చిమ బెంగాల్ అవసరాలు పూర్తి చేయబడేలా కాకుండ శ్రద్ధ తీసుకొనగలదని హామీ ఇచ్చారు.

శ్రీ డే లో శ్రీ వి.వి. రాజా చర్చలు

హైదరాబాద్, మే 12

ప్లానింగ్ మంత్రి శ్రీ వి.వి. రాజా, ప్లానింగ్ శాఖ కార్యదర్శి శ్రీ సి. నరసింహం, యీ ఆదివారం కేంద్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ మంత్రి శ్రీ ఎస్- కె- దేవ, పి కంపోటు వియానాశ్రయానికి వెళ్ళి కలిశారు- శ్రీ డే న్యూఢిల్లీనుండి బెంగుళూరు వెళ్ళుతూ యీ నెల్లాడ ఆగారు-

శ్రీ ఎస్. కె. డే మళ్లీ 17 వ తారీఖున రాష్ట్రానికి వచ్చి, 18 వ తేదీవరకూ ఉంటారు- అంతకు రాష్ట్ర గోల్డ్ కోస్ట్ అయనపోయారు-

ఈ సందర్భంగా హైదరాబాదులో తెలంగాణ కార్యక్రమ సమావేశం కూడ జరుగుతుంది.

చేనేత పరిశ్రమ సాధించిన అభ్యుదయం

గత నాలుగు సంవత్సరాల సమీక్ష

నాల్గవ అఖిలభారత చేనేత వారోత్సవాలు, 1957 మే 5 నుంచి 11 వరకూ భారతదేశమంతటా జరుగుతాయి ప్రాచీన కుటీర పరిశ్రమ అయిన చేనేత పరిశ్రమపునరుద్ధరణకు అభివృద్ధికి గత నాలుగు సంవత్సరాలలో జరిగినకృషి ఈ వ్యాసంలో సంగ్రహంగా వివరించబడింది

చేనేతకు పరిశ్రమ సంబంధించిన సమస్యల పరిశీలనలోను, ఆపరిశ్రమ అభివృద్ధి పథకాల సిఫారసు విషయములోను భారతప్రభుత్వానికి సలహా యివ్వడానికి అఖిలభారత చేనేత సంస్థ 1952 అక్టోబరులో నెలకొల్పబడింది.

1953 వ సంవత్సరపు ఖద్దరు, యితర చేనేత పరిశ్రమల వస్త్రాలపై అదనపు ఎక్సైజు సుంకం అభివృద్ధి శాసనం క్రిందచేయబడే వసూళ్ళతో నెలకొల్పబడే 'సెస్సునిధి' నుంచి ప్రభుత్వం ఎప్పటికప్పుడు మొత్తాలను మంజూరుచేస్తుంది

చేనేత పరిశ్రమ పునరుద్ధరణకు అభివృద్ధికి సహకార విధానము అత్యంతోపయోగకరమైనదని అఖిల భారత చేనేతబోర్డుచేసిన సిఫారసును భారత ప్రభుత్వం ఆమోదించింది అందువల్ల సహకార పద్ధతిక్రింద ఏర్పాటుచేయబడిన మగ్గాలకే ధన సహాయం చేయాలని నిర్ణయించబడినది-

చేనేత పరిశ్రమ అభివృద్ధి వివిధ రంగములలో కొనసాగవలసినదే చేనేత బోర్డు ఎప్పటికప్పుడు భారతప్రభుత్వం ఆమోదంపైన నిర్ణయిస్తుంది. ఒక్కొక్క పథకానికి భారత ప్రభుత్వంనుంచి లభించేధన సహాయపు మొత్తం కూడా సూచించబడుతుంది

సైమూత్రాలకు బోర్డు రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రంలోని అవసరాలదృష్ట్యా పథకాలను తయారు చేస్తాయి ఈపథకాలను భారతప్రభుత్వంనుంచి ధనసహాయం జరుగుతూనే, రాష్ట్రప్రభుత్వాలు అమలు జరుపుతాయి.

అఖిలభారత చేనేత బోర్డు నెలకొల్పబడిన సమయానికి చేనేత పరిశ్రమయొక్క పరిస్థితిని తెలుసుకోవాలి. ఆసమయంలో, అతిప్రాచీన కాలంనుంచీ భారతదేశానికి గర్వకారణమైన, ఈపరిశ్రమ, చేనేత వస్త్రాల నిలవలు పెరిగిపోవడంతో దెబ్బతిన్నది. అనేకమంది చేనేత పారిశ్రామికులకు పని లేకుండా పోయింది వారు సంప్రదాయ సిద్ధముగా వస్తున్న వృత్తిని వదలిపెట్టి నగరాలకు పట్టణాలకు పారిపోయి భిక్షాటనం చేసుకోవల్సి వచ్చింది అదువల్ల ఈపరిశ్రమకు చెందినవారికి పునరావాస సౌకర్యాలను కల్పించడం అతిప్రధానమైంది.

చేనేత బోర్డు సాగించిన ప్రశంసనీయ కృషివల్ల భారత ప్రభుత్వం ఔదార్యాన్ని ప్రదర్శించి విరివిగా ధన సహాయం చేయడంవల్ల, చేనేత పరిశ్రమ ఈనాడు ప్రగూడంనుంచి తప్పుకొన్నదని చెప్పాలి. ఈపరిశ్రమ సక్రమంగా అభివృద్ధి చెందడానికి పునాదులు కూడా వేయబడ్డాయి

చేనేత బోర్డువారి పథకాలను ఈక్రింది మార్గాలక్రింద విభజించవచ్చు

1. వ్యవస్థానిర్మాణం వీలైనన్ని ఎక్కువ మగ్గాలను సహకారపద్ధతి క్రిందకు తీసుకురావడం

2 మార్కెటింగు చేనేత వస్త్రాల అమ్మకాలను పెంపొందించడం

3 సాంకేతికపద్ధతుల్లో వృత్తిని అభివృద్ధిచేసి, నాణ్యతను పెంపొందించడం.

ఈపరిశ్రమను సహకార పద్ధతులపై నిర్మించినట్లయితే దీనికి మోక్షం అనేది వస్తుంది చేనేత అభివృద్ధి పథకాలకు ధనసహాయం రావడం ప్రారంభమైననాటికి అంటే 1953 అక్టోబరునాటికి దేశంలోని 28,80,000 మగ్గాలలోను 6,82,081 మగ్గాలు సహకార పద్ధతులలో నిర్వహింపబడుతున్నాయి. ఆ తర్వాత సంవత్సరము తుదిసంఖ్య పెరిగి యిప్పుడు 11 లక్షలు అయింది అంటే మూడున్నర సంవత్సరాల కాలంలో నాలుగులక్షలు పెరిగాయి

సహకార సంఘాలలో సభ్యులైన చేనేత పారిశ్రామికులకు వాటాధనానికే కాక నిర్వహణ వ్యయానికి కూడా సెస్సునిధినుంచి ఋణాలు మంజూరు చేయబడినందునతూ అభ్యుదయం సాధ్యమైంది

ఉత్పత్తియైన సరుకుకు క్రయ విక్రయ సౌకర్యాలు కల్పించడము మీదనే ఎక్కువమొత్తంయొక్క అభివృద్ధి ఆధారపడివున్నది- అఖిలభారత చేనేత బోర్డు ఏర్పడగానే ఎదురైన తొలిసమస్య వివరీతంగా పెరిగిపోయిన వస్తువు నిలవల అమ్మకానికి చర్యలు తీసుకోడం-

ప్రదర్శన కేంద్రాలను, అమ్మకపుశాలలను, సంచార అమ్మకపు శకటాలను నెలకొల్పడానికి పథకాలను రూపొందించడంలో ఈబోర్డు రాష్ట్ర ప్రభుత్వాలకు తోడ్పడింది- ఇప్పటికి 1300 విక్రయ కేంద్రాలు నెలకొల్పబడ్డాయి ముప్పైమూడు సంచార శకటాలు చేనేత వస్త్రాలను ఇంటింటికి తీసుకువెడుతున్నాయి-

ఈపథకాలకు ధనసహాయం గ్రాంటుల రూపంలో యివ్వబడుతున్నది-

సాంకేతిక అభివృద్ధి

చేనేత వస్త్రాల నాణ్యం విషయములో ఫిర్యాదులు వస్తూనే వున్నాయి- చేనేతబోర్డు ఈవిషయాన్ని గుర్తించి, సాంకేతిక విషయాలపట్ల ఎక్కువశ్రద్ధవహిస్తున్నది-మేలురకం మగ్గాలు, యితర పరికరాలసప్లయి, అద్దకపు కేంద్రాల స్థాపనమొదలైన వాటికి సంబంధించిన పథకాలు రూపొందించబడ్డాయి పాత రకానికి చెందిన 37,000 మగ్గాలు ఆధునిక పద్ధతిలోకి మార్చబడ్డాయి- నాలుగు వందల పెడలు మగ్గాలు నెలకొల్పబడ్డాయి-

నమూనాలలో ఉత్తమమైనవాటికి బహుమానాలు,ప్రైమరీ పీఠర్సుసొసైటీల సిబ్బందికి శిక్షణ, నమూనాలను తయారుచేసే ఫ్యాక్టరీలస్థాపన,చేనేత వస్త్రాల నాణ్యాన్ని కాపాడడానికి పథకాలు, ప్రదర్శనల నిర్వహణమొదలైన వాటికి పథకాలు రూపొందించబడ్డాయి-

చేనేత పారిశ్రామికులకు వసతి వాడల నిర్మాణం, ప్రస్తుతంవున్న ఇళ్ళను బాగుచేయడం సహకార సంఘాల వాటా పెట్టుబడుల లో ప్రభుత్వ భాగస్వామ్యం, సహకార పద్ధతులలో నూలుమిల్లుల ఏర్పాటు మొదలైన వాటికి కూడా పథకాలు సిద్ధంచేయబడ్డాయి- వచ్చేకొలది సంవత్సరాలలో ఈపథకాలు అమలు జరుగుతాయి

చేనేత వస్త్రాలకు సంబంధించిన ప్రచార కార్యకలాపాలకు రాష్ట్ర ప్రభుత్వాలకు ధనసహాయం చేయడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం కూడా ప్రచారాన్ని కొనసాగిస్తున్నది- పత్రికలలోప్రకటనలు,సినిమా స్లయిడులు, రైలుస్టేషనులు,విమానాశ్రయాలు మొదలైనచోట్ల పోస్టర్లు పత్రికా ప్రచురణమొదలైనవిచెప్పుకోదగ్గవి- విదేశ మార్కెట్లలో చేనేత వస్త్రాల కొనుగోలు పెంపొందించడానికి ఒక పథకం అమలులో వున్నది- అఖిల భారత చేనేత బోర్డు తరఫున మద్రాసు రాష్ట్ర చేనేత పారిశ్రామికుల సహకార సంఘం ఈపథకాన్ని అమలు జరుపుతున్నది-

ఈపథకం క్రింద కొలంబో, బాగ్దాద్, రంగూన్, సింగపూరులలో చేనేత వస్త్రాల మార్కెటింగు ఆఫీసర్లను నియమించడాని ఏర్పాట్లు చేయబడ్డాయి- సింగపూర్, బాగ్దాదులలో ఆఫీసర్లు నియమించబడ్డారు- కొలంబో ఏథెన్స్, సింగపూర్, బాంకాక్, కోలాంపూర్‌లలో ప్రదర్శన కేంద్రాలున్నాయి- రంగూనులో ఏజెంట్లు ఏర్పాటుచేయబడ్డారు-

అమెరికన్ మార్కెటు

ఇటీవల అమెరికాలో భారతీయ చేనేత వస్త్రాలపై మోజుపెరిగింది అమెరికన్ మార్కెటులో చేనేత వస్త్రాలకు ఎంతగిరాకీవున్నదీ తెలపడానికి అమెరికనుల అభిరుచులకు అనుగుణంగా చేనేత వస్త్రాల రకాలను తయారుచేసి విషయమై సలహా లివ్వడానికి ఒక అమెరికన్ ప్రవీణుల జట్టును భారతప్రభుత్వం ఆహ్వానించింది ఈజట్టు భారతదేశములోని ముఖ్యచేనేత కేంద్రాలన్నింటినీ దర్శించి, నాణ్యమైన చేనేత వస్త్రాలు అమెరికాలో బాగాఅమ్ముడపోతాయనీ, అమెరికన్ మార్కెటుకు అవసరమైన వస్త్రాలను భారత చేనేత పరిశ్రమ ఉత్పత్తి చేయగలదనీ తెల్లడించింది ఆజట్టు సమర్పించిన నివేదిక ప్రస్తుతం భారత ప్రభుత్వ పరిశీలనలోవున్నది-

అంతర్రాష్ట్రీయ, అంతర్జాతీయ మార్కెట్లు చేనేత పరిశ్రమ భవిష్యదభివృద్ధికి ముఖ్యమైనవని చేనేతబోర్డు గుర్తించింది. అయితే అంతర్రాష్ట్రీయ వ్యాపారం ఎక్కువగా ప్రయివేటు వ్యాపారులచేతుల్లో వుంది ఈరంగాలలో చేనేత పరిశ్రమశక్తి సామర్థ్యాలను పెంపొందించడానికిగాను అఖిల భారత చేనేతవస్త్రాల మార్కెటింగ్ కోఆపరేటివు సొసైటీని స్థాపించాలని చేనేతబోర్డు సిఫారసు చేయగా ప్రభుత్వ సహాయంతో నెలకొల్పబడింది

ఈసొసైటీ ప్రధాన కార్యాలయం బొంబాయిలోవున్నది అందులో ఆకర్షణీయమైన ప్రదర్శన కేంద్రం వుంది- ఇటీవలే ఒక పెద్ద విక్రయ కేంద్రం మద్రాసులో నెలకొల్పబడినది. ఈసంఘం తన కార్యకలాపాలను త్వరలోనే యితరకేంద్రాలకు విదేశాలకు విస్తరింపచేయగలదు.

ఎగుమతుల పెంపుదల

1953వ సంవత్సరంలో 59,786,000 గజాల చేనేత వస్త్రాల ఎగుమతిఅయినది ఇది గత సంవత్సరపు ఎగుమతులకంటె 40 లక్షల గజాలు ఎక్కువ, 1956 లో ఎగుమతి అయిన చేనేత వస్త్రాల విలువ 8 కోట్ల 66 లక్షల రూపాయలు 1955 లో ఎగుమతుల విలువ 7 కోట్ల 76 లక్షల రూపాయలు. అమెరికా, బ్రిటను, సింహళం,మలయా, సూడానులకు చేనేత వస్త్రాల ఎగుమతి పెరిగింది-ఈఎగుమతులు పెంపొందడము విదేశ ద్రవ్యసంపాదనకేగాక, పరిశ్రమ అభివృద్ధికి అతిముఖ్యం-

ఆధునికుల అభిరుచులకనుగుణముగా చేనేత వస్త్రాల నమూనాలు కూడా మార్పుచెందాలి చేనేతపారిశ్రామికునికి కొనుగోలుదార్ల అభిరుచులను తెలుసుకోడానికి అవకాశం లేనందున క్రొత్త నమూనాలను తయారుచేయడానికి విముఖత్వము చూపుతున్నారు

అందువల్ల అందమైన నమూనాల నమూనాలను తయారుచేసేనిపుణులు గల చేనేత కేంద్రాలను నెలకొల్పవలసిన అవసరం ఏర్పడింది బొంబాయి, మద్రాసు, ఢిల్లీ, కాశీలవంటి నగరాలలో నమూనాల కేంద్రాలను, కంబీవరం, చందేరీ, సూరత్‌ల వంటిచోట్ల ఉపకేంద్రాలను నెలకొల్పడానికి ప్రభుత్వంనిర్ణయించింది- బొంబాయిలోని కేంద్రం పనిచేస్తున్నది- మిగతాచోట్ల కేంద్రాలు త్వరలోనే నెలకొల్పబడతాయి-

చేనేతవస్త్రాలకుగిరాకీరోజురోజుకీ పెరుగుతోంది- చేనేత నమూనాల నాణ్యంవిషయంలో చేనేత పరిశ్రమ అతిశక్తిమంతమైనది- ఉత్పత్తి అవసరాలకు అనుగుణంగా వుండాలి- ఇది సరిగాలేకపోతే మార్కెటులో గిరాకీ వున్నరకాలు తగినన్ని తయారు కాకపోవడం, తయారైనవి మిగిలిపోవడం జరుగుతోంది అందువల్ల సమకునిలవ వుండిపోయి, చేనేత పారిశ్రామికులకు పనిపోతుంది- ఈ సమస్యను అఖిల భారత చేనేతబోర్డు అతిజాగ్రత్తగా పరిశీలిస్తున్నది-

కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి డా॥ నయుడీన్ మే 8 వ తేదీన ఆంధ్ర సారస్వత పరిషత్తు కార్యాలయమునకు వచ్చిన సందర్భంలో పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎన్. సంజీవరెడ్డి పరిషత్తు ప్రకాశనములను సమర్పిస్తున్న దృశ్యం.

ఆరోగ్య రంగంలో భారతదేశం సాధించిన విజయాలు

శ్రీమతి రాజకుమారి అమృత్ కౌర్,

భారత రాజ్యాంగంలో ఆరోగ్య రంగంరాష్ట్రప్రభుత్వాలకుసంబంధించిన వ్యవహారమని పేర్కొనబడినా, ఆరోగ్య ప్రణాళికలన్నీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమష్టితోడ్పాటుతో అమలు జరుగుతాయి. భారత ప్రభుత్వం ఆరోగ్య విధానాలను రూపొందించగా, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపథకాలను నిర్వహిస్తాయి. ఇందువల్ల ప్రణాళికలు రూపొందడానికి, కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు చేయడానికి, వాటిని అమలు జరపడానికి మధ్య విలంబన ఏర్పడుతోంది.

భారత రాజ్యాంగం అంతర్జాతీయ ఆరోగ్య విషయాలు, అంటువ్యాధుల అదుపు, ఉన్నత సాంకేతిక విద్యా ప్రమాణాల నిర్ణయం-ఈ మూడు వ్యవహారాలకు కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక బాధ్యతలను సంక్రమింపజేసింది వైద్య సహాయం, వ్యాధి నిరోధక కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించబడ్డాయి మిగతా విషయాలన్నీ ఉమ్మడి జాబితాలో చేర్చబడ్డాయి అంటే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆ విషయాలను గురించి శాసనాలు చేయవచ్చును

భారత రాజ్యాంగంలోని 263 న అధ్యాయం మేరకు శాసన రీత్యా కేంద్ర ఆరోగ్య సంస్థ నెలకొల్పబడింది కేంద్ర ఆరోగ్య మంత్రిదానికి అధ్యక్షులు, రాష్ట్ర ఆరోగ్య మంత్రులు సభ్యులు ఈ సంస్థ ద్వారా పరిపాలనా స్థాయిలో సహకార సమన్వయాలు సాధించబడుతున్నాయి రాష్ట్రాలన్నీ ఏకైక దృక్పథాన్ని కలిగివుండి, ఒకే రకమైన ప్రమాణాలతో వ్యవహరించడానికి ఈ సంస్థ విశేషంగా తోడ్పడింది ఈ సంస్థ సంవత్సరానికొకసారి సమావేశమై ఆరోగ్యరంగానికి సంబంధించిన సమస్యలన్నింటినీ చర్చిస్తుంది

ఈ సంస్థ యొక్క విధి బాధ్యతలు:-

1. ఆరోగ్య రంగానికి సంబంధించిన అన్ని విషయాలను చర్చించి ఆరోగ్య విధానాన్ని నిర్ణయించడానికి సిఫారసు చేయడం 2- దేశపురోభివృద్ధి దృష్ట్యా వైద్య, ప్రజారోగ్య రంగాలకు సంబంధించిన విషయాలను గురించి శాసనాలు చేయడానికి ప్రతిపాదనలు చేయడం- 3- పండుగలు వచ్చినప్పుడు, దేశంలో అంటువ్యాధులు ప్రబలినప్పుడు, భూకంపాలు, వరదలు, క్షామాలు సంభవించినప్పుడు సంభవించే వ్యాధులను అరికట్టడానికి,అంతర్రాష్ట్రీయ చర్యలను అమలు జరపడానికి అవసరమైన సహకారాన్ని సాధించడం. 4 రాష్ట్రాలకు ఆరోగ్య కార్యక్రమాలనిమిత్తం మంజూరు చేయబడే గ్రాంటుల పంపిణీ విషయాలలో కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయడం, అటు తర్వాత ఆ సహాయంతో అమలు జరుగుతున్న పథకాల నిర్వహణ కృషిని సమీక్షించడం- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆరోగ్య శాఖాధికారుల మధ్య సహకారాన్ని సంపాదించడానికి అధికారంగల సంస్థను లేక సంస్థలను అవసరమైతే నెలకొల్పడం

ఈ సంస్థ తొలి సమావేశం 1953 లో హైదరాబాదులో జరిగింది- అప్పటినుంచీ ఏటేటా ఒక్కొక్కచోట సమావేశమౌతున్నది ఈ సంస్థకు కార్యవర్గం ఒకటి వున్నది. ఈ సంస్థ యిచ్చిన అధికారాల మేరకు అది పని చేస్తుంది. ప్రత్యేక సమస్యలను పరిశీలించడానికి కేంద్ర సంస్థ అనేక సంఘాలను నెలకొల్పింది నర్సింగు విషయాలను పరిశీలించడానికి ఒక సంఘం, ప్రజారోగ్య బిల్లు చిత్తుప్రతిని తయారు చేయడానికి వేరొక సంఘం, కుష్ఠు రోగానికి సంబంధించిన మరొక సంఘం, దేశీయ వైద్య విధానాలు పరిశీలనకు మరొక సంఘం-నెలకొల్పబడ్డాయి.

సమష్టి దృక్పథం

ఈ సంస్థ గత నాలుగేళ్ళలో సాగించిన కృషి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను ఆకర్షించింది. అందువల్ల ఈ సంస్థను రాష్ట్రాలు ఎక్కువగా ఉపయోగించుకొంటున్నాయి. దేశంలోని ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి,సమష్టి దృక్పథాన్ని అలవరచడానికి ఈ సంస్థ అద్భుతంగా తోడ్పడగలదు. ప్రజలలో కాచ్చు మందికి పుష్టికరమైనఆహారం లేకపోవడంవల్ల, పారిశుద్ధ్య లోపం వల్లనూ, వ్యాధినివారణవ్యాధిచికిత్సా శాఖలు సర్వత్రా లేకపోవడం వల్లనూ అంటు వ్యాధులు ప్రబలుతున్నాయి

ఆరోగ్య రంగానికి సంబంధించిన వివిధ ప్రణాళికలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమష్టిగా నిర్వహిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం, సాంకేతిక సలహాలు, పరికరాలను సమకూరుస్తున్నది. ఈ క్రింది పథకాలను అమలు ముఖ్యంగా పేర్కొనవచ్చును.-

1 వ్యాధుల నిరోధం 2 వైద్య విద్య, శిక్షణ పరిశోధనలు 3. గ్రామీణ ఆరోగ్య దళాలు 4. నీటి సప్లయి, మురుగు పారుదల సౌకర్యాలు 5 కుటుంబ నియంత్రణ, 6 ఆరోగ్య విద్య

అంటు వ్యాధులు, మలేరియా, క్షయ, కుష్ఠు, సుఖ రోగాలు, బోదవ్యాధి మొదలైన వాటిని నిరోధించడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి. మశూచి, కలరా, ప్లేగు సమూలంగా నిర్మూలించకపోయినా లోగడ వున్నంత ప్రబలంగా యిప్పుడు లేవు. మలేరియా యిటీవలి వరకూ అనేకమందినిబలిగొన్నది-

తొలి పంచవర్ష ప్రణాళికలో మలేరియా నిరోధక కార్యక్రమం అమలు పరచబడింది. దేశ జనాభాలో సగానికి పైగా రక్షణ చర్యలు కల్పించబడ్డాయి. మిగతా సగం మందికి ద్వితీయ ప్రణాళికా కాలంలో రక్షణ కల్పించబడుతుంది. సుమారు 200 మలేరియా నిరోధక దళాలు పని చేస్తున్నాయి. దేశంలోని వివిధ ప్రాంతాలలో మలేరియా నిరోధక కార్యక్రమాల నిర్వహణ అజమాయిషీకి పటిష్ఠమైన కేంద్ర మలేరియా సంస్థ నెలకొల్పబడింది.

క్షయ వ్యాధి నిరోధక చర్యలు

క్షయ వ్యాధి మనలను పట్టి పీడిస్తున్న పెద్ద వ్యాధులలో ఒకటి. దేశంలో మొత్తం 25 లక్షల మంది క్షయ రోగంతో తీవ్రంగా బాధపడుతున్నారనీ, వారిలో ఐదవ వంతు మంది మరణిస్తున్నారనీ తేలింది ఈ సందర్భంలో బి. సి. జి టీకాల ఉద్యమం చెప్పుకోదగ్గది సుమారు 8 కోట్ల మందిని పరీక్షించి, 2 కోట్ల 80 లక్షల మందికి బి సి జి టీకాలువేయడం జరిగింది రానున్న 5 సంవత్సరాలలోను మొత్తం జనాభాకు బి. సి. జి. టీకాలు వేయబడగలవు.

జిల్లాకొక క్షయ చికిత్సా కేంద్రం అవసరమై వున్నది ఆధునిక చికిత్సా పరికరాలు గల 300 కేంద్రాలు నెలకొల్పబడడం లేక వున్న వాటిని అభివృద్ధి చేయడం జరుగగలదు. కుష్ఠు, బోద వ్యాధుల నివారణకు కూడా చర్యలు తీసుకోబడుతున్నాయి కుష్ఠు వ్యాధి నివారణకు భారత ప్రభుత్వం 30 లక్షల రూపాయలను కేటాయించింది. భారత ప్రభుత్వం మద్రాసులో కేంద్ర కుష్ఠు వ్యాధి చికిత్సా కేంద్రాన్ని నెలకొల్పింది. అందులో బోధన, పరిశోధనా సౌకర్యాలున్నాయి. బోధ వ్యాధి నివారణకు తొలి పంచవర్ష ప్రణాళికలో 109 లక్షల 87 వేల రూపాయలు వినియోగించబడ్డాయి ద్వితీయ ప్రణాళిక క్రింద కూడా ఈ కార్యక్రమం కొనసాగించబడుతుంది ద్వితీయ ప్రణాళికలో యిందు నిమిత్తం 9 కోట్ల రూపాయలు కేటాయించబడ్డాయి. త్రాగడానికి పరిశుద్ధమైన నీటి సప్లయి, మురుగు పారుదలకు సక్రమమైన సౌకర్యాలు అవసరం ఇందుకు ద్వితీయ ప్రణాళికలో ప్రత్యేక ఏర్పాట్లుచేయబడ్డాయి ఈ కార్యక్రమ నిర్వహణకు శిక్షణ పొందిన ఇంజనీర్లు, సాంకేతిక సిబ్బంది కొరతగా వున్నది అందువల్ల శిక్షణ సౌకర్యాలు కూడా పొందుపరచబడ్డాయి.

ఈ కార్యక్రమాలు జయప్రదం కావాలంటే ఆరోగ్య విషయాలను ప్రజానీకానికి బోధించవలసి వున్నందున ఆరోగ్య విద్యకు ప్రాధాన్యం ఏర్పడింది. అందువల్ల ఆదర్శ ప్రాయమైన ఒక ఆరోగ్య విద్యా సంస్థ నెలకొల్పబడగలదు.

భారతదేశ జనాభాలో నూటికి 80 మంది గ్రామాలలోని వున్నందున, వారికి ఆరోగ్య రక్షణ కల్పించడానికి 3,000 గ్రామీణ చికిత్సా కేంద్రాలు ద్వితీయ ప్రణాళికా కాలం ముగిసేనాటికి నెలకొల్పబడగలవు. అంటే 50 నుంచి 60 వేల జనాభాకు ఒక కేంద్రం చికిత్సా సౌకర్యాలను కల్పించగల [illegible] సౌకర్యాలు [illegible] విద్య, రోగ [illegible] బడగలవు.

మాతా శిశు సంక్షేమం ముఖ్యమైనందున కేంద్ర శాఖ ఆ కార్యక్రమానికి ప్రాధాన్యం [illegible] 201 [illegible] సంక్షేమ కేంద్రాలు ముమ్మరంగా నెలకొల్పబడినవి. ఇందుకు గాను కేంద్ర ప్రభుత్వం 50 లక్షల రూపాయలను వ్యయపరిచింది

జనాభా కంట్రోలు సమస్య మరొకటి కుటుంబ నియంత్రణ విధానాలను అమలుపరచి కుటుంబ సంక్షేమాన్ని పెంపొందించడానికి భారత ప్రభుత్వం ప్రత్యేకంగా [illegible] న్నది

అభివృద్ధి ప్లానింగ్ పై అంతర్రాష్ట్రీయ గోష్ఠి

16, 17 తేదీలలో హైదరాబాద్ నగరంలో

హైదరాబాద్, మే 11

ఈ నెల 16,17 తేదీలలో ప్లానింగు మరియు అభివృద్ధిపై అంతర్రాష్ట్రీయ విద్వత్ గోష్ఠి హైదరాబాద్‌లో జరుగుతుంది. అందు రెండవ ప్రణాళిక యొక్క 57 58 సంవత్సరం అమలు పరచవలసిన అభివృద్ధి పథకములకు తుది రూపం ఇవ్వబడుతుంది.

వర్తమాన ఆర్థిక సంవత్సరపు అభివృద్ధి వ్యయం సుమారు 31.5 కోట్లుగా నిర్ణయించబడినది. ఈ విద్వత్ గోష్ఠిని కమ్యూనిటీ ప్రాజెక్టు అండ్ నేషనల్ ఎక్స్టెన్షన్ మంత్రి ఎస్. కె. దే ప్రారంభిస్తారు.

ఈ గోష్ఠిలో ఆంధ్ర తెలంగాణా జిల్లా కలెక్టర్ల సమావేశం జరుగుతుంది. అందు అభివృద్ధి పనుల సమీక్షించబడి అవి త్వరగా పూర్తిచేయుటకు ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆయత్తపరచ అవసరమైన చర్యలు తీసుకొనబడుతాయి హైదరాబాద్ రాష్ట్ర విభజన కార్యక్రమాలు గత సంవత్సరం తెలంగాణాలో అభివృద్ధి పనులు వ్యతిరేకింపబడినవి.

కార్మికమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య మే 13 వ తేదీన హైదరాబాదునుండి బయలుదేరి విశాఖపట్టణం వెళుతారు; మే 21 వ తేదీన తిరిగివస్తారు.



ఆంధ్రప్రదేశపు సింహద్వారము

